# దాసారం గుడిసెవాసులకు పక్కా ఇండ్లు నిర్మిస్తాం..

• బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ • సనత్‌నగర్ డివిజన్‌లో ముమ్మర ప్రచారం



దాసారం హట్స్ వాసుల సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



వయోధికుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని, పాల్గొన్న సభ్యులు

అమీర్‌పేట్, నవంబర్ 20 : దశాబ్దాల తరబడి సరైన వసతులు లేకుండా జీవిస్తున్న దాసారం గుడిసె వాసులకు పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఇక్కడి స్థలాల్లో గుడిసెలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న వారి నుంచి స్థానికులు కొందరు పెద్దమొత్తంలో అద్దెలు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తెలుసుకుని వారిని కట్టడి చేశానని గుర్తు చేశారు. సోమవారం ఉదయం సనత్‌నగర్ డివిజన్‌లోని దాసారం బస్తీ, ఎల్‌ఐజీ సీ–టైపు క్వార్టర్స్, దాసారం హట్స్ పరిసరాల్లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దాసారం హట్స్ వాసులతో మాట్లాడుతూ ఈ స్థలం విషయం కోర్టు పరిధిలో ఉందని, కేసును ప్రభుత్వం గెలిచి తీరుతుందని, అప్పుడు ఇక్కడి వారికి పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తుందని చెప్పారు. ఎటువంటి సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు. ఓట్ల కోసం ప్రతిపక్ష నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, వాటిని నమ్మవద్దన్నారు. పేదల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎల్‌ఐజీ, దాసారం, బాలయ్యనగర్, సాయిబాబానగర్‌ల్లో మంత్రి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

**బీఆర్‌ఎస్‌లో చేరిక..**

దాసారం బస్తీ, దాసారం హట్స్ నుంచి సుమారు 80 మంది యువకులు మంత్రి తలసాని సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. దాసారం బస్తీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వివిధ పక్షాలకు చెందిన అభిమన్యు, నవీన్, అంజన్, సత్యానారాయణ, గణేశ్, వంశీ, బాలు, శ్రీనివాస్ తదితరులకు మంత్రి కండువాలు కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

**వయోధికుల ఆత్మీయ సమ్మేళనం...**

ఎస్‌ఆర్ నగర్ వయోధికుల మండలి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వయోధికులు మంత్రి తలసానిని ఘనంగా సన్మానించారు. గత తొమ్మిదిన్నరేళ్లలో వయోధికుల మండలి సభ్యుల సంక్షేమానికి చేపట్టిన చర్యలు, మండలి భవన నిర్మాణానికి చేయూత, కరోనా సమయంలో తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న మంత్రి తలసానిని తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు పేర్కొన్నారు.

**అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం : తలసాని**

బేగంపేట్ : నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వివిధ వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. గొర్రెలు, మేకల విక్రయదారులు, మటన్ షాపుల అసోసియేషన్ ప్రతినిధులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం అసోసియేషన్ అధ్యక్షుడు ఖుర్షిద్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ ఉమర్ హుస్సేన్ ఎజాస్ అధ్వర్యంలో వెస్ట్ మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసంలో ఆయన్ను కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న నిర్వహించే సభకు హాజరు కావాలని వారు మంత్రిని కోరారు.



మంత్రి తలసానిని కలిసి మద్దతు తెలుపుతున్న గొర్రెలు, మేకల విక్రయదారులు, మటన్ షాపుల అసోసియేషన్ ప్రతినిధులు

# మంత్రి తలసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

బన్సీలాల్‌పేట్, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి, మంత్రి తలసానికి మద్దతుగా బోయిగూడలో సోమవారం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్, నాయకులు తలసాని మహేశ్‌యాదవ్, ఏసూరి మహేశ్, వెంకటేశన్ రాజు, గజ్జెల శ్రీను, బాబు, లంకరాజు తదితరులు ప్రచారం నిర్వహించారు. సనత్‌నగర్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి తలసానిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

అదేవిధంగా న్యూబోయిగూడలోని అపార్ట్‌మెంట్లు కాలనీల్లో బీఆర్‌ఎస్ నాయకులు కారు గుర్తుకే ఓటేయాలని ప్రజలను కలిసి అభ్యర్థించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో మంత్రి తలసానికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు ముక్క శ్రీను, విజయలక్ష్మి, ఏ.శ్రీనివాస్, రాజేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి తలసానిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## అంగన్‌వాడీ కేంద్రంలో ఆటలపోటీలు



చిన్నారులకు బహుమతులు అందజేసిన నిర్వాహకులు

బన్సీలాల్‌పేట్, నవంబర్ 20 : పద్మారావునగర్‌లోని హమాలి బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటలపోటీలు నిర్వహించి చిన్నారులకు బహుమతులు అందజేశారు. స్కైఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని, అంగన్‌వాడీ టీచర్ కుల్సుమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన

అమీర్‌పేట్, నవంబర్ 20: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ విద్యా విభాగం ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై విద్యార్థులకు మొబైల్ వాహనం ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం సరూర్‌నగర్‌లోని బహదూర్‌పుర జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్, పర్యావరణ చట్టాలు' అనే అంశాలపై మొబైల్ వాహనంపై అంటించిన పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి.. వెదురుతో తయారు చేసిన ఉత్పత్తులను వినియోగించడం, కాలుష్య కారకాలను తగ్గించే వీలున్న అంశాలను పోస్టర్ల ద్వారా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పర్యావరణ విద్యా విభాగం ప్రాజెక్ట్ అధికారి సత్తయ్య, పాఠశాల హెచ్‌ఎం అరుణ్‌కుమార్, పీఈటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి



బల్కంపేటలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, తదితరులు

అమీర్‌పేట్, నవంబర్ 20 : సనత్‌నగర్ నియోజకవర్గంలో మంగళవారం రాత్రి 7 గంటలకు బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రోడ్‌షో ఉంటుందని, విజయవంతం చేయాలని మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అమీర్‌పేట్ సత్యం థియేటర్ చౌరస్తాలో జరిగే రోడ్‌షోకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు.డివిజన్ నాయకులు బూత్ స్థాయిలో ప్రచారాలు నిర్వహిస్తూనే కేటీఆర్ రోడ్ షో కార్యకర్తలతో రావాలని సూచించారు. ఎన్.శేషుకుమారి నేతృత్వంలో పార్టీ నాయకులు సోమవారం అమీర్‌పేట్ పరిసరాల్లో కేటీఆర్ రోడ్‌షోపై విస్తృత ప్రచారం నిర్వహించారు.

**బీఆర్‌ఎస్ శ్రేణులు రోడ్‌షోకు తరలిరావాలి**



బన్సీలాల్‌పేట్ : మంత్రి కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి తలసాని ధర్మేందర్‌యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ ఎన్నికల కార్యాలయంలో సోమవారం ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించారు. మహంకాళి దేవాలయం వద్ద మంగళవారం జరిగే మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్‌ఎస్ డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జిలు బాల్‌రాజ్ యాదవ్, కృష్ణ గౌడ్, కృష్ణ ముదిరాజ్, జగదీశ్ గౌడ్, రవీందర్ సాగర్, అశోక్ చారి, నాయకులు కే.లక్ష్మిపతి, ప్రేమ్‌కుమార్, కేఎమ్ కృష్ణ, కమల్‌కుమార్, శ్రీను, ఫహీమ్, విజయశంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంత్రి తలసానికే.. ఉత్తరాది ఓటర్ల మద్దతు



అమీర్‌పేట్, నవంబర్ 20 : సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కే ఉత్తరాది ఓటర్ల మద్దతు ఉంటుందని బాలాజీ రాజస్థాన్ మండల్ ప్రతినిధి, బీఆర్‌ఎస్ నాయకుడు గులాబ్‌సింగ్ రాజ్‌పురోహిత్ అన్నారు. ఆదివారం రాత్రి అమీర్‌పేట్ జీహెచ్‌ఎంసీ మైదానంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఉత్తర భారతీయ ప్రవాసీ సేవా సంఘ్ ప్రతినిధుల దీపావళి సమ్మేళనంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగానికి ఉత్తర భారతీయులు పూర్తి సంతృప్తి చెందారు. 30న జరిగే ఎనికల్లో తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కే తమ మద్దతు ఉంటుందని వారు పేర్కొనడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్ నింపింది.

## రేణుకాఎల్లమ్మ ఆలయంలో పూజలు



బన్సీలాల్‌పేట్, నవంబర్ 20 : న్యూబోయిగూడలోని జైనగర్ కాలనీలో మంత్రి తలసాని సొంత నిధులతో నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో బీఆర్‌ఎస్ నాయకులు తలసాని మహేశ్ యాదవ్, ఆంబులెన్స్ సురేశ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు పాల్గొన్నారు. మంత్రి గెలుపొందాలని, సీఎంగా మూడోసారి కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టాలని అమ్మవారిని కోరినట్లు వారు తెలిపారు.